మట్టిగాజులు

కుమారి. ఎ. వి. శేషారత్నం

ఫ్యాన్ గాలికి తెల్లకాగితాలు రెప రెపలాడుతున్నాయి-

కథ మొదలుపెట్టబోతున్నాను ఇంతలో – రెండు చిట్టి చేతులు నా కళ్ల ముందు ఆడుతూ నించున్నాయి

నరిసి!

'ఏంటి సంగతి పనయిపోయిందా ?' అన్నాను నవ్వుతూ

చెవుల పిల్లిలా తలూపింది నరిసి

'శ్రీలత గాజులు అమ్మగారు నాకిచ్చేసారు– బంగారు రంగులో బాగున్నాయి కదండీ'–మళ్లీ రెండు చేతుల్ని నా కళ్లముందాడించింది నరిసి

'చాలా బాగున్నాయి బిందూ!'

'బిందూ' అనేసరికి నరిసి మొహం ఒక్క క్షణం వెలిగింది

'మీ రొక్కరే నన్నలా పిలుస్తున్నారు మా అమ్మగారు, అయ్యగారు అళ్ల పిల్లలు నరిసి' అనే పిలుస్తున్నారు' నరిసి మొహం చిన్నబోయింది మళ్లీ

తన పేరెందుకో నచ్చలేదుట నరిసికి శ్రీలత, శుబ, చిట్టిబాబు లాంటి గొప్పవాళ్ల పిల్లల పేర్లతో పోల్చి చూసుకుని ఓ రోజు పరిగెత్తుకుంటూ వచ్చింది నరిసి

'టీచర్‌గారూ! మీరు నాకెలాగైనా అందమైన పేరు పెట్టాలి '

'నీ పేరుకేమైంది నరిసీ! చక్కగా ఉంది'

వీధిలో పిల్లలంతా నరిసీ బురిసీ కరిసీ అంటూ వెక్కిరిస్తున్నారు టీచర్‌గారూ! మా అయ్యకి పేరెట్టడం రాదులెండి మా అక్కకి సుబ్బి, నాకు నరిసి, మా అన్నకి అంజి– అన్ని ఇలాటి పేర్లే పెట్టాడు మీ రెలాగైనా నా పేరు మార్చేయండి '

నాకు నవ్వొచ్చింది

నరిసి మొదట్నుంచీ నాకో పెద్ద పజిల్

నేనీ ఊరికి కొత్తగా ట్రాన్స్‌ఫరయి ఈ ఇంట్లో దిగిన కొత్తలో మా యింట్లోకి పరుగెత్తుకొచ్చింది నరిసి

పచ్చగా కళ కళ్లాడుతున్న ఆ ఎనిమిదేళ్ల పిల్లని చూసి పనిపిల్ల అనుకోలేదు నేను

సబిన్‌స్పెక్టర్ గారింట్లో పని చేస్తోంది నరిసి మూడేళ్ల క్రితం వాళ్లమ్మ తీసుకొచ్చి పూర్తిగా వీళ్ల యింట్లో పనికి అప్పజెప్పేసిందట సబిన్‌స్పెక్టర్‌గారి భార్య కూడ చాల మంచిది ఈ పిల్లచేత పని చేయించుకుంటున్నా తన పిల్లలతో సమానంగా అన్ని పెడుతుంది మరీ చిరిగిపోయిన బట్టలు కాకుండా వాళ్ల రెండో పాపకి పొట్టి అయిన మంచి బట్టలు నరిసికిచ్చేదావిడ

'మీకేం భయంలేదు టీచర్‌గారూ!! నేనున్నానుగా మీకెప్పుడవసరమయినా నన్ను పిలవండి నా పేరు నరిసి అదిగో ఆ పచ్చ మేడలో ఉంటాను మీరు పెద్ద బళ్లో టీచర్‌గారటగా పచ్చమేడ ఓనర్‌లా– గలగలా సెలయేరులా పలుకుతున్న ఆ పిల్ల మొహం నిర్మలంగా తేటగా ఉంది నరిసి రాకతో నిజంగానే నా ఒంటరితనం దూరమైంది

అంట్లు తోముతుంటే చూస్తే తప్ప ఆ పిల్లని పని మనిషనుకోవడం కష్టం కడిగిన ముత్యంలా ఉండేది ఎప్పుడూ

అంత మంది పిల్లలకి చదూ చెప్తారుకదా! నాకూ నాలుగక్షరాలు చెప్పకూడదా టీచర్‌గారూ!'

ఒక రోజు రపీమని అడిగేసింది

నాక్కాస్త ఆశ్చర్యం కలిగింది ఆ ఈడు పిల్లలకి చదువుమీద కంటే ఆటలమీదే ధ్యాస ఎక్కువ స్కూల్లో చూస్తుంటానుకదా! ఎంతో డబ్బు ఖర్చుపెట్టి శ్రమపడి పిల్లల్ని స్కూలుకి పంపే తల్లిదండ్రుల కళ్లలో కోటి ఆశలు కాని వయసు ప్రబావమో అన్ని అమరిన అలుసుదనమోగాని నాలుగక్షరాలు అంటే పిల్లలు తక్కువే

కాని నరిసి శ్రద్ధ చూస్తే ముచ్చటేసేది మధ్యాహ్నం సబిన్‌స్పెక్టరుగారి భార్య విశ్రాంతి సమయంలోనే దానికి తీరిక చిక్కేది నాకది స్కూలు సమయం అందుకని శని, ఆదివారాలు ఎలాగో ఒక గంట తీరిక చేసుకుని పలక బలపంతో హాజరయి పోయేది శ్రద్ధగా చెప్పిన ప్రతి మాటా నేర్చుకొని అప్పుడే ఒకటో తరగతి పుస్తకం పూర్తి చేసేసింది చాల చురుకైన పిల్ల

'ఒక్కసారిగా నీకు చదువు మీద మోజెందుకు పుట్టిందే బిందూ!

అంటే అమ్మగారి పిల్లల్లా పెద్ద బేగ్, కేరేజితో స్కూలుకెళ్తే బాగుంటుంది కదూ? కాదు కాదు బాగా చదువుకుని పెద్దయ్యాక మీలా మంచి ఉద్యోగం చేసుకుని బ్రతకొచ్చని అరిందాలా అంది– చిన్న మెరుపు–

'నీ ఉద్యోగానికేం బ్రహ్మాండంగా ఉంది–' అన్నాను నవ్వుతూ–

తలాడించింది నెమ్మదిగా–

తను పని చేసే ఇంటిని ఎప్పుడూ కించపరిచి మాట్లాడే అలవాటులేదు నరిసికి, దానిలో ఎక్కువ నచ్చిన గుణం నాకు అదే కొందరు పసి పిల్లలు ఇక్కడ మాటలక్కడ అక్కడ మాటలిక్కడ చెప్పి పబ్బం గడిపేసుకుంటారు కాని నరిసి దానికి పూర్తిగా వ్యతిరేకం

మా అమ్మగారు నన్నెంతో బాగా అళ్ల పిల్లలతో సమానంగా చూస్తారండి' అనేది ఎప్పుడూ

శ్రీలత వాడిన వస్తువులు సెకండ్‌హాండ్‌గా నరిసికే వచ్చేవి వెంటనే వాటిని వేసుకుని నాకు చూపించేది అసలే అందమైన పిల్లేమో ఆ బట్టల్లో నిజంగా మరింత మెరిసిపోయేది నరిసి

'నీకు మీ అమ్మ నాన్నలని చూడాలనిపించదా బిందూ?'– అడక్కూడదనుకుంటూనే అడిగాను ఓ రోజు

'మా అమ్మకి తీరదు నెలకోసారి అయ్య చూసి పోతున్నాడు కదండీ!!

–నరిసి మాటల్లో ఎక్కడో చిన్న అసంతృప్తి

'అయినా ఇక్కడ అమ్మగారు నాకేం లోటు చేస్తారండి చక్కగా కమ్మని కూరలతో బోజనం ఫ్రిజ్‌లో చల్లని నీళ్లు, మంచి బట్టలు ' కళ్ల మీద పడుతున్న జుట్టు పైకి తోసుకుంది

నిజమేననిపించింది నాకు

నరిసి ఇంటికెళ్తే ఏముంటుంది? ఎటు చూసినా దరిద్రం

'మా అమ్మ చేతులు అంట్లు తోమి తోమి కాయలు కాసేసాయండి నీళ్లు మోస్తూనే వుంటుంది ఎప్పుడూ ఎవరికేం కావాలన్నా అళ్లందరికీ దుకాణాలకెళ్లి సరుకులు మోసి పెడుతుందండి!'

నరిసి తల్లి పాచిపని చేసుకుని బ్రతుకుతోందని అర్థమైంది ఒకసారి లీలగా నరిసి కళ్లలో తడి–

'మా నాన్న తాగొచ్చి మా అమ్మని చావగొడతాడండి మా అమ్మ విసిగెత్తిపోయిందండి మా అన్నకి ఎంత చదివినా చదువు రాడం లేదండీ అక్కడ మా యింట్లో రాత్రి దాచిన

అన్నం పొద్దుటే పిల్లలందరికీ పెట్టి మా అమ్మ అసలు ఏం తినదండి నేను చూడండి పోతురాజులా అన్నీ ఎలా తినేస్తున్నానో

ఒక రోజు కాకరకాయ కూర వండుతుంటే వచ్చింది ఆ పిల్ల మొహం చూసి ఆ కూర నరిసికి చాలా యిష్టమని గ్రహించాను– ఇవాళ మీ బేబీ అయ్యగారొస్తారని వండుతున్నారుకదూ!'

'తింటావా బిందూ!!'

''వద్దండీ మా అమ్మగారు ఏమైనా అనుకుంటారు

ఈ పిల్ల భావం నాకర్థమై జాలేసింది తేలిగ్గా నవ్వుతూ 'అవునులే ఇంతకంటే ఖరీదైన కూరలే వండి పెడతారు కదూ మీ అమ్మగారు?' అన్నాను

'మరేనండీ!! ఎంత ఖరీదైన కూరలైనా ఆళ్ల పిల్లల కిష్టమైనవే చేస్తారు కదండి అవినాకూ ఇష్టమే లెండి–

వయస్సుకి మించిన జ్ఞానం ఉంది నరిసికి

తల్లీ తండ్రీ దగ్గర ఏ గంజినీళ్ళు తాగి, చింకి బట్టలు వేసుకున్నా ఆడుతూ పాడుతూ తిరగాల్సిన పిల్ల–దరిద్రం కారణంగా నా అన్నవాళ్ళకి దూరంగా ఇంత చిన్న వయస్సులో పని చేసుకు బ్రతుకుతోంది అయినా పైకి అసంతృప్తిని ఎప్పుడు ప్రకటించదు నరిసి పేదరికం ఆ పిల్లకిలేని పెద్దరికాన్ని అంటగట్టింది

నరిసి గలగలా నవ్వినా– నా కెప్పుడూ నా భావుకత్వం వల్లనో ఏమో ఎప్పుడూ అందులో జీవం లోపించినట్టనిపించేది

కాని నిన్న సాయంత్రం–

నేను డాబామీద చల్లగాలి కోసం పచార్లు చేస్తూంటే ఆయాసపడుతూ మెట్లెక్కి వచ్చింది నరిసి

ఆ పిల్ల మొహంలో ఎన్నడూ నే చూడని ఉత్సాహం ఉరకలు వేస్తోంది

రెండు చేతుల నిండా మట్టిగాజులు గలగల్లాడిస్తూ గంతులేస్తూ వచ్చింది

'టీచర్‌గారూ!! ఈ గాజులు మా నాన్న నా కోసం కొని తెచ్చాడండీ! ఈ గౌను మా అమ్మ పంపిందండీ? కారప్పూస కూడా తెచ్చాడు

నాకేదో స్ఫురించింది

సబిన్‌స్పెక్టర్‌గారి పిల్లల గాజులు గౌన్లు ఇంతకంటే అందమైనవి వేసుకున్నప్పటికీ నరిసి మొహం ఇంత కళకళ్ళాడుతూ ఎప్పుడూ లేదు

చౌక చీటీ గుడ్డతో కుట్టించిన ఆ గౌను–

రంగుల మట్టిగాజులు - కారప్పూస పొట్లం– తండ్రి తెచ్చిన ఆ గాజులు గౌను ఆ పిల్ల స్వంతంగా భావించింది ఎంతో అపురూపమైన ఆనందం ఆ పసి ముఖంలో –

అన్నట్టు మా నాన్నని మీకు చూపించాలనుకుని వచ్చానండీ! మీరు చదువు చెప్తున్నారంటే మా నాన్న ఎందుకో కళ్ళమ్మట నీళ్లెట్టుకుని– బాగా సదువుకో తల్లీ' అన్నాడండి మా నాన్న ఇప్పుడు తాగడండి అదిగో నాన్న మలుపు తిరిగి పోతున్నాడండి యీడు నెలలదాకా మళ్ళీ రాడటండీ మాటి మాటికి వస్తే కూలి డబ్బులు పోతాయికదండీ!!'



ధర్మపథం

నాగరకత

పల్లెలలో ఉండే వారికంటె నగరాల్లో ఉండేవారికి ప్రపంచ జ్ఞానం ఎక్కువగా ఉండడం సహజం ఒక గ్రామీణుడైన బాలుడు కొత్తగా పట్నానికి వెళ్ళి అక్కడి మేడలను చూచి, ఇదేమిటి? ఇంటిమీద ఇల్లు ఎక్కి ఉన్నదే' అని అందరికీ నవ్వు కలిగించాడని వినోదంగా చెప్పుకుంటారు ఈ నాగరకత క్రమంగా వేష భాషలని సూచించేదిగా మారిపోయింది పురుషుల మాదిరిగా స్త్రీలు కూడా ఉద్యోగాలకు వెళుతూ ఉండడం సర్వసాధారణంగా కానవస్తున్నది నేటి కాలపు వాతావరణ దృష్ట్యా వారు- వివాహానంతరం పెద్ద కుటుంబం నుంచి విడిపోయి వేరుగా ఉండడానికే ఇష్టపడతారు దంపతు లిద్దరూ ఉద్యోగాలకు వెళ్ళితే ఇంట్లో పిల్లలను చూసుకునేవారు ఉండనందున అందుకు వేరే ఏర్పాటు చెయ్యవలసి వుంటుంది

పిల్లలు కొంత పెద్ద వాళ్ళయాక వాళ్ళను హాస్టల్సులో ఉంచవలసి వస్తుంది ఎప్పుడో చుట్టం చూపుగా వాళ్ళు ఇళ్ళకు రావడం, తిరిగి వెళ్ళి పోవడం జరుగుతూ ఉంటుంది ఇందువల్ల తలిదండ్రుల

ప్రేమకు వారు దూరమయి పోతారు ఈ నాగరకత మూలంగా దగ్గరగా ఉండవలసిన వారు దూరమై పోతారు

పూర్వం, కుటుంబం సమష్టిగా ఉండడం వల్ల పరస్పరం ప్రేమాభిమానాలు వుండేవి పరస్పర సహకార భావం ఉండేది కుటుంబంలోని అందరూ తలొక పనీ చేసుకోవడం వల్ల ఎవ్వరికీ శ్రమ అనిపించేది కాదు స్త్రీలకు గృహకృత్యాలతో నే కాలం గడిచి పోయేది పిల్లలకు ఏమయినా అనారోగ్యం కలిగితే వారే తగిన చికిత్సలు చేసేవారు కాని ప్రతీదానికి డాక్టరు వద్దకు పరుగెత్తేవారు కాదు మగవారిలో కొందరు ఉద్యోగం చేస్తున్నా, సమీప స్థలాల్లోనే పని చేసి, రాత్రికి ఇల్లు చేరుకునే వారు ఇంటికి వచ్చిన కోడలిని కన్న కూతురు వలెనే చూచుకోవడం, ఆ అమ్మాయికి వినయ విధేయతలు, పెద్దల పట్ల గౌరవం ఏర్పడేవి అప్పటివారు పది మంది ఉన్న కుటుంబంలోనే పిల్లనివ్వాలని కుతూహల పడేవారు కాని, ఇప్పటి వారివలె ఇరస్తా, పరస్తా లేని కుటుంబాన్ని వెతికేవారు కారు

నాగరకత వల్ల అలక్ష్యబావం పెచ్చు పెరిగినట్లు కానవస్తున్నది వివాహం కాగానే, వచ్చిన అమ్మాయి వేరింటి కాపరానికే ప్రయత్నిస్తుంది, తనకు స్వాతంత్ర్యం కోరుతూ స్వాతంత్ర్యం కోరదగినదేకాని, అది పెద్దలను ధిక్కరించే రీతిలో ఉండ కూడదు తన భర్తను పెంచి, పెద్ద చేసి, చదువు చెప్పించి, వృద్ధికి తెచ్చిన తలిదండ్రులకు దూరం చేసే ధోరణి మాత్రం తగదు స్వార్థంతో, వారిని గమనించక పోవడం సాధారణంగా కానవస్తున్నది

నాగరకత జ్ఞానానికీ, ఉదార భావాలకూ, సహకారానికి ప్రతీక వాటితో దానికి సంబంధం లేనప్పుడు ఆ నాగరకత నేతి బీరకాయ వంటిదే అవుతుంది

– బులుసు వేంకట రమణయ్య

మట్టి గాజులు

నా చేయి పట్టుకుని పిట్టగోడ దగ్గరకి తీసికెళ్ళింది మలుపు తిరగబోతున్న ఆ వ్యక్తి ముఖం నాకు స్పష్టంగా కనిపించింది ఆ కర్రకాలు!!

కడుపులో పేగులు ఎవరో మెలితిప్పుతున్న బాద- ఆ వ్యక్తి రాజయ్య!

నేనింతకు ముందు పని చేసిన స్కూలు దగ్గర అడుక్కుంటూంటాడు చాల మంచివాడు నాకీ వూరు ట్రాన్స్‌ఫరయ్యే ఆర్నెల్లు ముందు ఆ స్కూలు దగ్గరకి చేరాడు

గుడిసె కాలిపోయి పెళ్ళాం బిడ్డలు మాడి మస్సైపోయారట మంటల్లో దూకిన ఇతని కాలు తీసెయ్యవలసి వచ్చిందట

అక్కడున్నన్నాళ్ళూ వారానికోసారి రేకుడబ్బా తీసుకొచ్చేవాడు అందులో అన్నీ చిల్లర డబ్బులు

అమ్మగారూ!! ఒకప్పుడు నేను బాగా బతికిన వోణ్ణండి తాగి ఇల్లూ ఒళ్ళూ గుల్ల చేసుకున్నాను ఇప్పుడు అడుక్కు తిని బతకాల్సి వస్తోంది ఈ కుంటికాలు మడిసికి ఎవరు పనిస్తారండి నా పెళ్ళాం బిడ్డలు ఇల్లుకాలి చచ్చిపోయారండి!!

ఒక్క సిన్న బిడ్డని ఆళ్ళమ్మ దూరం ఊళ్ళో గొప్పోళ్ళ ఇంట్లో పనికెట్టిందండి ఈ డబ్బులన్నీ దానికోసం కూడబెడుతున్నానండి మిగిలిన ఆ నలుసుని ఇక్కడికి తెచ్చేసుకుందామని ఉన్నా అడుక్కుతినే సన్నాసిని దానికేటి ఎట్టగలను?? అక్కడ రాణీలా బతుకుతోందండీ! దాని పెళ్ళికి కాసిని డబ్బుల్ను పోగవుతేసాలు ఇవి దాచిపెట్టండి అమ్మగారూ! ఏడ్పు రాగాలు పెడుతుందని తల్లి అప్ప అన్న సచ్చిపోయినట్టు సెప్పలేదమ్మా నా బిడ్డకి

'టీచర్‌గారూ మా అయ్యని చూసారా??'

నరిసి మాటతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాను

ఆ పసి ముఖంలో ఎప్పుడూ లేనంత ఆనందం

తండ్రిని చూసిన సంబరమా??

శ్రీలత ఇచ్చిన బంగారు గాజులకంటే ఇవి ఎక్కువ బాగున్నాయి కదూ టీచర్‌గారూ! అయ్య తెచ్చాడు'

అపురూపంగా మట్టిగాజుల్ని చూసుకుంటున్న నరిసిని చూసి నాకో సత్యం స్ఫురించింది- చాల ఆలస్యంగా-

ఫ్రిజ్‌లో ఐస్ నీళ్ళకి లేని రుచి మట్టి కుండలోని తియ్యని నీళ్ళకి ఉంది

'బిందూ – అన్నాను ఆ పిల్లని దగ్గరకు తీసుకుని చేతులు ముద్దు పెట్టుకుంటూ- నరిసిలో మా బేబీ ముఖం కన్పించింది

నా మనసులో 'మట్టి గాజులు'- కథ మహావేగంగా రూపుదిద్దుకుంటోంది □